క్లుప్తంగా

పోచమ్మతల్లికి వెండి కిరీటం బహూకరణ



ఖానాపురం: మండల కేంద్రంలో పోచమ్మతల్లి దేవాలయం వద్ద ప్రజలు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామస్తులు పూజా కార్యక్రమాలు చేపట్టారు. కాగా గ్రామానికి చెందిన గోనుగుంట్ల పెద్దారావు వెండి కిరీటాన్ని బహూకరించారు.

రేపు మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

గీసుకొండ: మండలంలోని వంచనగిరి మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఆదివారం (16న)నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు తెలిపారు. ఇంతకు ముందు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తెలంగాణఎంఎస్.సీజీజీ.జీవోవి.ఇన్ వెబ్ సైట్‌లో హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. ఆరో తరగతికి ఉదయం 10 నుంచి 12 గంటల వరకు, 7 నుంచి 10 తరగతుల వారికి మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారని, సమయానికి గంట ముందు పరీక్ష కేంద్రానికి రావాలన్నారు.

భూమి పూజ



రాయపర్తి: మండలంలోని తిరుమలాయపల్లి గ్రామంలో సర్పంచ్ గజవెల్లి అనంతప్రసాద్ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా గౌతమ బుద్ధుడి విగ్రహానికి శుక్రవారం ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో బుద్ధుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వార్డు సభ్యులు బండి కుమార్, పశపాక కోమల, రవి, అంబేడ్కర్ యూత్ నాయకులు దోమల నవీన్, గజవెల్లి రాజు, గడ్డం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

గీసుకొండ: గ్రేటర్ వరంగల్ నగరం 15వ డివిజన్ మొగిలిచర్లకు చెందిన కూనమల్ల భిక్షపతి ఇటీవల మృతి చెందగా శుక్రవారం బాధిత కుటుంబానికి డీసీసీబీ డైరెక్టర్ దొంగల రమేశ్ రూ. 5 వేల ఆర్థికసాయం అందించారు. బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు అచ్చ మధుకర్, సముద్రాల శ్రవణ్, తానం ఉమాదేవి, సూరయ్య, రఘు, కిషోర్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర సంఘం అధ్యక్షుడిగా మల్లయ్య



నూతన కమిటీ సభ్యులు

వర్ధన్నపేట: వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో వడ్డెర సంఘం నూతన అధ్యక్షుడిగా ఆలకుంట్ల మల్లయ్య, ఉపాధ్యక్షుడిగా బొంత ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా శివరాత్రి రాములు, కోశాధికారిగా ఓర్సు బుడ్డ మల్లయ్యలను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలైన వడ్డెర వృత్తిదారుల బతుకులు మారలేదన్నారు.

గీతకార్మికుడికి గాయాలు

వరంగల్ (పర్వతగిరి): మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు కక్కెర్ల సాయిలు ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి పడి రెండు కాళ్లకు గాయాలయ్యాయి. దీంతో స్థానికుల సమాచారంతో కుటుంబ సభ్యులు సాయిలును చికిత్స నిమిత్తం ఎంజీఎంకు తరలించారు. రెక్కాడితే గాని డొక్కాడని సాయిలు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు పుల్లూరు సారయ్య కోరారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక



చెన్నారావుపేట: మండలంలోని తోపనగడ్డ తండాకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అన్నారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానన్నారు. బాదావత్ అంజీ, గుగులోతు శివతో పాటు 8 కుటుంబాలు పార్టీలో చేరాయి. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య, రూపిక శ్రావణ్‌కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బాలు, భీములు, శంకర్, దస్రు, జయరాం, తదితరులు ఉన్నారు.

ఖానాపురం: కొత్తూరులో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న సర్పంచ్ రమ



నర్సంపేట రూరల్: లక్నేపల్లిలో..



సంగెంలో పండ్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



పర్వతగిరి మండల కేంద్రంలో..





చెన్నారావుపేట: తిమ్మరాయినిపహాడ్‌లో..

ఆదర్శనీయుడు అంబేడ్కర్

రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేడ్కర్ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన ఆదర్శనీయుడని పలువురు అన్నారు. శుక్రవారం జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కాంగ్రెస్ పార్టీ, బీజేపీ, వైఎస్సార్‌టీపీ నాయకులు, కుల సంఘాల నాయకుల ఆధ్వర్యంలో వేర్వేరుగా అంబేడ్కర్ విగ్రహాలకు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు గ్రామాల్లో వృద్ధులకు, చిన్నపిల్లలకు పండ్లను పంపిణీ చేశారు.

–సాక్షి నెట్‌వర్క్



నల్లబెల్లిలో నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



నర్సంపేట: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాడెం శాంతికుమార్



గీసుకొండ: ధర్మారంలో అంబేడ్కర్ విగ్రహానికి గజ మాల వేస్తున్న సర్పంచ్ బాలిరెడ్డి



దుగ్గొండి: తిమ్మంపేటలో..



రాయపర్తిలో..



నర్సంపేట: నివాళులర్పిస్తున్న ఆర్టీసీ డీఎం



నర్సంపేట: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పెద్ది



నెక్కొండ: నివాళులర్పిస్తున్న రేవూరి ప్రకాశ్‌రెడ్డి



వర్ధన్నపేటలో కొండేటి శ్రీధర్, ఏసీపీ శ్రీనివాస్



నర్సంపేట: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



నర్సంపేట: నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నర్సంపేట: నర్సంపేట వ్యవసాయ గ్రేన్ మార్కెట్‌లో పని చేస్తున్న దడువాయి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, దడువాయి సంఘం రాష్ట్ర నాయకుడు పెరమండ్ల రవి, అధ్యక్షుడు గణిపాక సంజీవలు డిమాండ్ చేశారు. ఈ మేరకు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు మార్కెట్‌లో పని చేస్తున్న దడువాయి కార్మికులకు గెజిట్ ప్రకారం తూకం రేట్లు పెరగుతాయని, ఆ గడువు పూర్తయి సంవత్సరం దాటినా తూకం చార్జీలు పెంచలేదన్నారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత మార్కెట్ కార్యదర్శితో ఫోన్‌లో మాట్లాడి అడ్తి వ్యాపారులు కార్మిక సంఘాల ప్రతినిధులతో జాయింట్ సమావేశం ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎర్రబెల్లి మల్లయ్య, కోశాధికారి కీసరి రాజీవ్, సార కనకయ్య, మాదాసి సదానందం, గోనెల మల్లయ్య, పాలబోయిన జగన్మోహన్, కీసరి వీరయ్య, మామిడాల కుమారస్వామి, బోయిని మహేష్, సదాశివుడు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని సస్పెండ్ చేయాలని వినతి



అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నర్సంపేట రూరల్: టీఎస్‌పీఎస్సీ లీకేజీ విషయంపై తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌ను మంత్రి వర్గం నుంచి తక్షణమే సస్పెండ్ చేయాలని బీజేపీ మండలపార్టీ అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ డిమాండ్ చేశారు. నర్సంపేట మండలంలోని గురిజాల, నాగుర్లపల్లి గ్రామాల్లో భారత రాజ్యాంగ నిర్మాణ బాబాసాహెబ్ అంబేడ్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, అనంతరం వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ముత్తినేని వెంకన్న, బీజేవైఎం మండల అధ్యక్షుడు తనుగుల అంబేడ్కర్, ఓబీసీ మోర్చా డివిజన్ కోఆర్డినేటర్ మంద కార్తీక్‌గౌడ్, మార్కండేయ, కుమారస్వామి, పద్మ వెంకటేశ్వర్లు, యుగేందర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ



సైకిళ్లతో విద్యార్థినులు, ప్రతినిధులు

గీసుకొండ: గ్రేటర్ వరంగల్ నగరం 15వ డివిజన్ గొర్రెకుంట జెడ్పీ పాఠశాలలో తరుణి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్ హెక్సాగాన్ కంపెనీ వారు 60 మంది విద్యార్థినులకు శుక్రవారం ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. ధర్మారం, గొర్రెకుంట, పోతరాజుపల్లితో పాటు పెద్దాపూర్ గ్రామాల పాఠశాల విద్యార్థినులకు పంపిణీ చేయగా హెక్సాగాన్ కంపెనీ ప్రతినిధులు లేఖ, బల్లవ్, తరుణి స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ మమతా రఘువీర్, మండల కోఆర్డినేటర్ కవిత, సంస్థ ప్రతినిధులు స్రవంతి, మేఘన, వసంత, మమత, పీఈటీ రఘువీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మమతా రఘువీర్ మాట్లాడుతూ 2015 నుంచి సాయంత్రం వేళల్లో బడి పిల్లలకు కంప్యూటర్, ఇంగ్లిష్, లెక్కలు, జీవన నైపుణ్యాలపైన ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. బాలికల్లో ఆత్మవిశ్వాసం, ధైర్యం పెంపొందించడానికి వారికి 'సైకిల్ టూ స్కూల్' ప్రోగ్రాం కింద సైకిళ్లను అందించామన్నారు.

జార్జిరెడ్డి ఆశయ సాధనకు పోరాడాలి



నివాళులర్పిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

నర్సంపేట: ఉస్మానియా యూనివర్సిటీ విద్యా విద్యార్థి ఉద్యమ నిర్మాత జార్జిరెడ్డి ఆశయ సాధనకు పోరాడాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు అలువాల నరేష్ అన్నారు. ఈ మేరకు పీడీఎస్‌యూ కార్యాలయంలో జార్జిరెడ్డి 51వ వర్ధంతిని నిర్వహించి ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ జార్జిరెడ్డి అమరత్వం స్ఫూర్తితో నేడు దేశంలో నెలకొన్న సమస్యలపై విద్యార్థులంతా ఐకమత్యంగా ఉద్యమించాలన్నారు. ప్రేమ్‌కుమార్, తిరుపతి, వంశీ, వెంకటేష్, ప్రశాంత్, మణికంఠ పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదానం

నర్సంపేట రూరల్: సంఘమిత్ర యూత్ ఆర్గనైజేషన్, యువనేతాజీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాణ డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ 132వ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గోపాల్, సంఘమిత్ర యూత్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గొంగళ్ల అశోక్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ రవి, సంఘమిత్ర యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు తోట రవి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ అలవాల తేజస్వీ, యువనేతాజీ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు కొత్తకొండ అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ ప్రథమ వార్షికోత్సవం

సంగెం: మండలంలోని లోహిత గ్రామంలో ఆధ్యాత్మికత వెల్లివిరుస్తోంది. శుక్రవారం శివపంచాయతన మహాలింగేశ్వరస్వామి ప్రథమ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయ పురోహితులు రామకృష్ణ శర్మ, గోపి శర్మల ఆధ్వర్యంలో రుద్రాభిషేకం, కలశాభిషేకం, చండిహోమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అడ్డగట్ల దుర్గారావు, దొమ్మాటి సంపత్, నాగినేని మోహన్‌రావు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం



వరంగల్ (పర్వతగిరి): మండలంలోని సోమారం గుంటూరుపల్లి గ్రామానికి చెందిన చిన్నం లక్ష్మీనారాయణ కుమారుడు చిన్నం రామారావు తాత హనుమంతరావు జ్ఞాపకార్థం పర్వతగిరి కంఠమహేశ్వరస్వామి దేవాలయ నిర్మాణానికి శుక్రవారం రూ.2 లక్షలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పుల్లూరు సారయ్యగౌడ్, గౌరవ అధ్యక్షుడు రంగు కుమార్‌గౌడ్, కార్యదర్శి తీగల వీరస్వామిగౌడ్, డైరెక్టర్లు కక్కెర్ల యాకాంబ్రంగౌడ్, దొనికెన దయాకర్‌గౌడ్, మడ్డి వెంకటేశ్వర్లుగౌడ్, మెరుగు వెంకన్న, యాకన్న, మహేష్, పరమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



గీసుకొండ: గ్రేటర్ వరంగల్ నగరం 16వ డివిజన్ ధర్మారంలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు సుంకరి శివ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోలి రాజయ్య ప్రారంభించారు. రిటైర్డ్ అసోసియేట్ ప్రొఫెసర్ గాదె పాణి, జెడ్పీ మాజీ కోఆప్షన్ మెంబర్ కొమ్ముల కిషోర్, పృథ్వీరాజు, కొమ్ముల రవీందర్, సంకతాల సమ్మయ్య, గోదాసి ఈశ్వర్, రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ (పర్వతగిరి): మండలంలోని చింతనెక్కొండ గ్రామంలో శుక్రవారం సర్పంచ్ గటిక సుష్మమహేష్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దేవేందర్, కార్యదర్శి సరిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం



పాకాలలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు

ఖానాపురం: మండలంలోని పాకాల పర్యాటక ప్రాంతంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం శుక్రవారం నిర్వహించారు. బుధరావుపేట ప్రతిభ విద్యానికేతన్ పాఠశాలలో 1996–97 సంవత్సరంలో పదో తరగతి విద్యార్థులంతా ఒకేచోట కలుసుకున్నారు. 25 సంవత్సరాల తర్వాత కలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. బాల్యంలోని గుర్తులు, ప్రస్తుత జీవన విధానాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పులిగిల్ల యాదగిరి, సింగు బాలరాజు, శ్రీశైలం, గోపి, దామోదర్, జానిమియా, కర్ణాకర్, సదానందం, సురేష్, సంపత్, మల్లయ్య, వెంకటనారాయణచారి, చంద్రశేఖర్, ఇందిర, వినోద, స్వరూపలతో పాటు మరికొంత మంది పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణ



క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి

సంగెం: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ దేశం గర్వించదగిన మహోన్నతమైన వ్యక్తి అని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. అంబేడ్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం మండలంలోని ఎల్గూర్‌రంగంపేట గ్రామంలో అంబేడ్కర్ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ భారత జాతికి చేసిన సేవలు విశిష్టమైనవన్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కళావతి, జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్ పోతుల ప్రభాకర్, ఎంపీటీసీ బానోతు పద్మ, మండల పార్టీ అధ్యక్షుడు సారంగపాణి, ఎమ్మార్పీస్ కమిటీ నాయకులు, యువజన సంఘాల సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

మృతదేహం లభ్యం

వర్ధన్నపేట: గల్లంతైన గొర్రెల కాపరి మృతదేహం శుక్రవారం రాయపర్తి మండలం తిరుమలాయపల్లి శివారు ఎస్సారెస్పీ కెనాల్ కాల్వలో లభ్యమైనట్లు ఎస్సై రామారావు తెలిపారు. ఇల్లంద గ్రామానికి చెందిన గొర్ల కాపరి రాయపురం మల్లయ్య గురువారం ప్రమాదవశాత్తు ఎస్సారెస్పీ కెనాల్‌లో పడిన విషయం విధితమే. శుక్రవారం మల్లయ్య కోసం వెతుకగా రాయపర్తి మండలం తిరుమలాయపల్లి శివారు ఎస్సారెస్పీ కెనాల్ కాల్వలో మృతదేహంగా లభ్యమైంది. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామారావు తెలిపారు.

శతాధిక వృద్ధుడు మృతి

దుగ్గొండి: ఎండ వేడిమి భరించలేక అస్వస్థతకు గురై మండల పరిధిలోని బొమ్మగాని సమ్మయ్య(101) శుక్రవారం మృత్యువాత పడ్డాడు. మృతదేహాన్ని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపీపీ కాట్ల కోమల, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సందర్శించి నివాళులర్పించారు.

హైదరాబాద్‌కు తరలిన నేతలు

సంగెం/దుగ్గొండి/ఖానాపురం: హైదరాబాద్‌లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 125 అడుగుల విగ్రహావిష్కరణ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ మండలాల నుంచి పలువురు నేతలు తరలివెళ్లారు. శుక్రవారం సంగెం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బస్సును ప్రారంభించారు.

సమాచార హక్కు చట్టం మండల కమిటీ ఎన్నిక

చెన్నారావుపేట: సమాచార హక్కు చట్టం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు కాట కుమారస్వామి తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రంలోని జాగృతి హైస్కూల్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గోపు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా జాటోతు యాకూబ్, ప్రధాన కార్యదర్శిగా కూస సుదర్శన్ పటేల్, కార్యదర్శిగా గుగులోతు అమృనాయక్, కోశాధికారిగా ఎడ్ల రాజిరెడ్డి, యూత్ అధ్యక్షుడిగా దాసరి రాము పటేల్, ఉపాధ్యక్షులుగా ధారావత్ రమేష్, ప్రధాన కార్యదర్శిగా చెలకలపల్లి రాజు, నెక్కొండ మండల యూత్ కన్వీనర్‌గా సింగారపు మధుసూదన్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నెం వీరేందర్‌రెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షుడి సాదబోయిన రాజు, ఈగ సత్యనారాయణ, పూర్ణచందర్, సింగని లక్ష్మయ్య, హంస భద్రయ్య పాల్గొన్నారు.